క్లుప్తంగా

రాజ్యాంగ నిర్మాత అడుగుజాడల్లో నడుద్దాం..



సరిపల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి విశ్వరూప్

ఉప్పలగుప్తం: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సరిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గెడ్డం స్వరూపరాణి, సురేష్‌బాబు దంపతులు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం మంత్రిని పూల మాలలతో ప్రజలు సత్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్ కుంచే బుల్లియ్య, ఎంపీటీసీ కొంకి ఏడుకొండలు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్ఎస్ కుమార్, కోరుకొండ మంగాయమ్మ, బడుగు మేరీకుమారి, డీబీ లోక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి మంత్రి విశ్వరూప్ పరామర్శ

అమలాపురం రూరల్: భార్య వియోగంతో బాధ పడుతున్న అమలాపురం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరరావును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ గురువారం పరామర్శించారు. సుబ్రహ్మణ్యేశ్వరరావు భార్య ధనలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి మంత్రి విశ్వరూప్ సంతాపం తెలిపారు. మంత్రి వెంట వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ దొమ్మేటి రాము తదితరులున్నారు.

పేదలకు కుట్టు మెషీన్ల పంపిణీ



కుట్టు మెషీన్లు అందుకున్న మహిళలతో మన్నా మినిస్ట్రీస్ అధ్యక్షుడు లాల్

అమలాపురం టౌన్: అమలాపురం పట్టణం ఈదరపల్లి సమీపంలోని మన్నా చర్చ్‌లో మన్నా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన 15 మంది పేద మహిళలకు కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. మన్నా మినిస్ట్రీస్ అమలాపురం శాఖ అధ్యక్షుడు, మన్నా చర్చ్ ప్రధాన కాపరి కార్ల్ డేవిడ్ కొమానపల్లి (లాల్) చేతుల మీదుగా మహిళలకు మెషీన్లు అందించారు. పరంజ్యోతి, మిరియాం విద్యా సంస్థల కమిషనర్ జాషువా కొమానపల్లి, పాస్టర్లు నాని బాబు, డేనియల్ రాజ్, నరేష్, కొల్లిబాబు, డేవిడ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం



సైకిల్ స్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ శేషగిరిరావు, జెడ్పీటీసీ గౌతమి

అల్లవరం: ఆక్వా రైతు, అల్లవరం ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి బండిగుప్తాపు పాండురంగ ఆర్థిక సహాయంతో నిర్మించిన సైకిల్ స్టాండ్‌ను ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు గురువారం ప్రారంభించారు. తొలుత ఆ పాఠశాల ఆవరణలో హెచ్ఎం వెంకటేశ్వరరావు చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పాండురంగ సమకూర్చిన రూ. 3.50 లక్షలతో నిర్మించిన సైకిల్ స్టాండ్‌ను విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి పాండురంగ పాఠశాల అభివృద్ధికి ఎంతో సహకారం అందిస్తున్నారన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ బసవా వరహాలు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, సర్పంచ్ బొమ్ము బాలవేణి, ఎంపీటీసీ మౌనిక, మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి

యానాం: వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సుంకరపాలెంలోని నల్లం హైస్కూల్‌లో ఆ విద్యా సంస్థల చైర్మన్ నల్లం నాగబాబు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కనకాలపేటలో కొత్తగా ప్రారంభించిన భవనంలో పండితులచే సరస్వతీ పూజలు నిర్వహించి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. పుస్తకాలు, పెన్నులు, పలకలు తదితర సామగ్రిని అందించారు. డైరెక్టర్ ఎ.నాగలక్ష్మి, హెచ్ఎం డి.సుబ్బారావు పాల్గొన్నారు.

తాళ్లరేవులో ట్రాక్టర్ల ర్యాలీ

తాళ్లరేవు: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా రైతు సంఘాల సమాఖ్య పిలుపులో భాగంగా తాళ్లరేవులో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ ర్యాలీ జరిగింది. సంఘ జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అనంతరం తహసీల్దార్ పోతురాజుకు వినతి పత్రం అందజేశారు. నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, విప్పర్తి శ్రీను పాల్గొన్నారు.



అమలాపురం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న చైర్‌పర్సన్ సత్య నాగేంద్రమణి, కమిషనర్ నాయుడు



అమలాపురంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ కార్యదర్శి చినబాబు



యానాంలో విద్యార్థుల సాంస్కృతిక నృత్యం

మురిసిన మువ్వన్నెల జెండా

- వాడవాడలా గణతంత్ర వేడుకలు
- మహనీయుల త్యాగాన్ని కొనియాడిన నేతలు

అమలాపురం టౌన్: అమలాపురం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత భరత మాత విగ్రహానికి పూల మాలలు వేశారు. జాతీయ జెండా ఎగుర వేసి సెల్యూట్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సంసాని బులినాని, మున్సిపల్ డీఈఈ కొత్త అప్పలరాజు, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, కౌన్సిలర్లు చిట్బూరి పెదబాబు, యేడిద శ్రీను, బండారు గోవిందు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం పట్టణ ఆర్య వైశ్య సంఘంచే స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో గణతంత్ర దినోత్సవం గురువారం జరిగింది. జాతీయ జెండాను రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ మాజీ కార్యదర్శి కొల్లూరి చినబాబు ఆవిష్కరించారు. తొలుత మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు కంచర్ల బాబి, కోశాధికారి కె.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

అమలాపురం కోర్టు భవనాల ప్రాంగణంలో జిల్లా రెండో అదనపు కోర్టు న్యాయమూర్తి వి.నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ, జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ ప్రాంగణంలో అసోసియేషన్ అధ్యక్షుడు మాకిరెడ్డి ఆదినారాయణ జెండాను ఆవిష్కరించారు. స్థానిక తామర చెరువు పార్కు వద్ద ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు జెండాను ఎగురవేశారు.

అల్లవరం: త్యాగధనుల పుణ్యఫలంగా స్వాతంత్ర్యం సాధిస్తే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగ రచనతో మన దేశానికి పూర్తి స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎంపీ చింతా అనురాధ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొగళ్లమూరులోని గ్రామ సచివాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. వివిధ కార్యాలయాల్లోనూ వేడుకలు జరిగాయి. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, వైస్ ఎంపీపీ వడ్డి గంగ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌వీ రవిసాగర్, జిల్లా వైద్యశాఖాధికారి ఎం.దుర్గారావు దొర, డీఆర్‌డీపీ అధికారి శివశంకరప్రసాద్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఏఆర్ శ్రీనివాస్, తహసీల్దార్ యద్ల రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్ జి.లోవరాజు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కె.సురేష్‌బాబు, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీఓ విజయశ్రీ తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కోలా గంగా భవానీ, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, జెడ్పీటీసీ కుడిపూడి శంకరరావు, కోలా బాబ్జీ, ఎంఈఓ బొజ్జా రమణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

యానాంలో...

యానాం: 74వ రిపబ్లిక్ డే వేడుకలను గురువారం యానాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన వేడుకల ప్రాంగణంలో రీజినల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం శాంతికి చిహ్నంగా ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎస్పీ రఘునాయగంతో కలిసి శాంతి కపోతాలను, త్రివర్ణ బెలూన్‌లను గాలిలోకి వదిలారు. అనంతరం సాధారణపోలీసు విభాగం, ఇండియన్ రిజర్వుడు బెటాలియన్, హోమ్‌గార్డులు, వివిధపాఠశాలల విద్యార్థులు చేసిన కవాతు అందరినీ ఆకట్టుకుంది. అనంతరం వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న బాలబాలికలకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్, ఆర్ఏఓ మునిస్వామి, ఎస్పీ రఘునాయగం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ గూటం శివగణేష్, ఎస్ఐలు బడుగు కనకారావు, కట్టా సుబ్బరాజు, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ కె.రామకృష్ణ, ఎస్ఎస్ఏ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: మండల కేంద్రమైన తాళ్లరేవు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.అనుపమ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండి సోదరభావంతో ముందుకు సాగాలన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.పోతురాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీతారామపురంలోని ధీరూబాయి అంబానీ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్‌లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ ఎస్.పోతురాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా చిన్నారులు వేసిన స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు అందరినీ ఆకర్షించాయి. కార్యక్రమాల్లో నాయకులు రాయుడు గంగాధర్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ చింతా మోహన కృష్ణ, ఈఓపీఆర్‌ఆర్‌డీ మల్లాడి భైరవమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు, ఆర్ఐ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: ఐ.పోలవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మెర్ల రాణి మిరియం జ్యోతి, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు జాతీయ జండాను ఎగురవేశారు. పాతయింజరం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్.రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యాక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కేశనకుర్రు, జి.వేమవరం పీహెచ్‌సీలు, టి.కొత్తపల్లి సీహెచ్‌సీ వద్ద ఆయా వైద్యాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మురమళ్ల ఇరిగేషన్ కార్యాలయం వద్ద అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కాట్రేనికోన: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ నేల కిశోర్, పంచాయతీలో సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై టి.శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో ఎం.రావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

ఉప్పలగుప్తం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దంగేటి వీర అచ్యుతజానకీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో అలరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలు, క్విజ్ పోటీలు నిర్వహించారు.



మొగళ్లమూరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీ అనురాధ



ముమ్మిడివరంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వివిధ శాఖల జిల్లా అధికారులు



యానాంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్, ఆర్ఏఓ మునిస్వామి



అమలాపురంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి నరేష్



తాళ్లరేవు ఎంపీడీవో కార్యాలయంలో..

సేవలు మెచ్చి.. పురస్కారాలు ఇచ్చి..



మంత్రి విశ్వరూప్, కలెక్టర్ శుక్లా, ఎంపీ అనురాధ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న కిమ్స్ ఆసుపత్రి ప్రతినిధులు



తాళ్లరేవు ఎంపీడీఓ అనుపమకు పురస్కారం అందజేస్తున్న కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

అమలాపురం టౌన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ సేవలందించిన పలువురు ఉద్యోగులకు పురస్కారాలు లభించాయి. అమలాపురం మున్సిపాలిటీ, వార్డు సచివాలయాలకు సంబంధించి పది మంది పురస్కారాలు పొందారు. స్థానిక బాలయోగి స్టేడియంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధ చేతుల మీదుగా గణతంత్ర వేడుకల వేదికపై అవార్డులు అందుకున్నారు. మున్సిపల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ టి.బదరీనాథ్, రెవెన్యూ అధికారి ఎస్.శివాజీ, పబ్లిక్ హెల్త్ వర్కర్లు మిరియాల అన్నపూర్ణ, శానిటరీ వర్కర్ పులపకూర రాజు, 3వ వార్డు సచివాలయ ఎన్విరాల్‌మెంట్ అండ్ శానిటరీ సెక్రటరీ బండి వీరన్న, 6వ వార్డు సచివాలయ అడ్మిన్ సెక్రటరీ ఎస్.ఉదయ్‌శంకర్, 13వ వార్డు సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ జి.సుధీర్‌కుమార్, 12వ వార్డు సచివాలయ ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ జీవీవీఎస్ ప్రకాష్, 9వ వార్డు సచివాలయ వార్డు అడ్మిన్ సెక్రటరీ చింతపల్లి నందేశ్వర్, 14వ వార్డు సచివాలయ ఎడ్యుకేషన్ అండ్ డేటా సెక్రటరీ సీహెచ్ శంకర్‌లు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. వీరిని మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, కమిషనర్ ఒమ్మి అయ్యప్పనాయుడు అభినందించారు. అమలాపురం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) సీఐ వేగిశ్న శివరామరాజు ఉత్తమ సేవా పురస్కారాన్ని కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధ నుంచి అందుకున్నారు.

అమలాపురం రూరల్: అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి జిల్లా ఉత్తమ సేవా పురస్కారం లభించింది. కిమ్స్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణ రాజు, ఎండీ, మాజీ ఎమ్మెల్సీ కె.రవికిరణ్ తరఫున కిమ్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ హరికిరణ్‌వర్మ, వైస్ ప్రెసిడెంట్ మోహనరాజులు ఈ పురస్కారాన్ని మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధ చేతుల మీదుగా అందుకున్నారు. అలాగే ఈదరపల్లిలోని హరి మనోవికాస కేంద్రం, మానసిక దివ్యాంగుల పాఠశాలకు ఉత్తమ పాఠశాల అవార్డును కలెక్టర్, ఎంపీ అందించారు. ఈ అవార్డును కేంద్రం డైరెక్టర్ ఎస్.సత్యలక్ష్మి అందుకున్నారు.

తాళ్లరేవు: స్థానిక ఎంపీడీఓ ఎం.అనుపమ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ టి.మారుతీరావు, మత్స్య శాఖ ఏడీ కె.కరుణాకరరావు, ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల తదితరులు కాకినాడలో ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఎంపీడీఓ తదితరులను ఎంపీపీ రాయుడు సునీత, జెడ్పీటీసీ దొమ్మేటి శామ్యూల్ సాగర్ తదితరులు అభినందించారు.

ముమ్మిడివరం: స్థానిక తహసీల్దార్ యద్ల రాంబాబు, కొనమానపల్లి వీఆర్‌ఓ వి.సత్యకిరణ్, తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.మణ్యం, ముమ్మిడివరం సబ్ రిజిస్ట్రార్ కె.రాంబాబులు జిల్లా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

అల్లవరం: జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా అల్లవరం ఎంపీడీఓ జీవీ సరోవరరావు, ఉత్తమ వ్యవసాయ విస్తరణాధికారిగా గుత్తుల శివమోహన్ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కాట్రేనికోన: కాట్రేనికోన ఎస్సై టి.శ్రీనివాస్‌కు కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనూరాధ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. ఆయన్ని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, జెడ్పీటీసీ నేల కిశోర్ తదితరులు అభినందించారు.








కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ అనురాధ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకుంటున్న వార్డు సచివాలయ సెక్రటరీ వీరన్న, ఎస్ఈబీ సీఐ శివరామరాజు, హరి మనోవికాస కేంద్రం డైరెక్టర్ సత్యలక్ష్మి, ఎంపీడీఓ సరోవరరావు, వ్యవసాయ విస్తరణాధికారి శివమోహన్, కాట్రేనికోన ఎస్సై శ్రీనివాస్

ప్రజల ఆదరాభిమానాలు మరువలేనివి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బుద్ధుడి విగ్రహాల ఆవిష్కరణ

ఐ.పోలవరం: గుత్తినదీవి కరవాకలంక గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు మరువలేనివని రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గురువారం గ్రామ ముఖద్వారాన్ని, డా.బీఆర్ అంబేడ్కర్, బుద్ధుని నిలువెత్తు విగ్రహాలను మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ 1997లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి గ్రామస్తులు తనను ఆదరిస్తున్నారన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు తన వంతుగా సీఎస్ఆర్ నిధులు రూ.15 లక్షలు మంజూరు చేశానని, మిగిలిన పనిని స్థానిక ఎమ్మెల్యే పూర్తి చేస్తారని చెప్పారు. ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ కరవాకలంకలో ఉన్నతంగా చదువుకొని స్థిరపడిన ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, యువకులు కలిసి ఈ విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామ రుణం తీర్చుకొన్నారన్నారు. గ్రామానికి కావలసిన వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ భవనం నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి త్వరలోనే శంకుస్థాపన చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, ఎంపీపీ మెర్ల రాణి మిరియంజ్యోతి, లంకపల్లి దుర్గాదేవి, జొన్నాడ జ్యోతి, మెండా వెంకన్న, చిక్కాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్, బుద్ధుని విగ్రహాలను ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే పొన్నాడ తదితరులు

వినియోగదారుల కేంద్రం ప్రారంభం

కాట్రేనికోన: స్థానిక మీసేవా కేంద్రం వద్ద ఎస్‌బీఐ వినియోగదారుల కేంద్రం (సీఎస్‌పీ)ను గురువారం బీఎం వై.వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఖాతాదారులకు సేవలను మరింత చేరువ చేసేందుకు సీఎస్‌పీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 52 సీఎస్‌పీలను సీఈఓ సంజయ్‌కుమార్ రాకేష్ ప్రారంభించారన్నారు. సీఎస్‌పీల నిర్వహణ, సేవలపై కేంద్ర నిర్వాహకురాలు కేపీఎస్ కుమారికి సంజయ్ కుమార్ రాకేష్ వివరించారు. అన్ని రకాల సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో మోకా అప్పాజీ, జగడం బాలయ్య, జంగా శ్రీను, గెల్లా రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.